# NTR Jayanthi Celebrated at Dravidian University

**తేది:28.05.2020**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా గురువారం వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుతం కోవిడ్–19 విస్తృతి దృష్ట్యా వర్శిటీలోని పీఠాధిపతులు, విభాగాధిపతులతో సామాజిక దూరం పాటిస్తూ ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వైస్–ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి మాట్లాడుతూ... కుప్పంలో ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ఎన్టీఆర్‌ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. ఉద్యోగులందరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, వర్శిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాస్‌కుమార్, పీఠాధిపతులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.







